క్లుప్తంగా

బుడగ జంగాల అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం కృషి

పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

బెల్లంకొండ: బేడ బుడగ జంగాల అభివృద్ధే ధ్యేయంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు తెలిపారు. గురువారం మండల కేంద్రం బెల్లంకొండలో బుడగ జంగాల కమ్యూనిటీ హాల్‌ను ఎమ్మెల్యే శంకరరావు ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ సంచార జాతుల కష్టాలను తీర్చే ఏకైక నాయకుడు జగన్ అని పేర్కొన్నారు. పాదయాత్రలో బేడ బుడగ జంగాల సమస్యలను జగన్ తెలుసుకున్నారన్నారు. కనీసం సంక్షేమ పథకాలు అందని పరిస్థితి, కుల ధ్రువీకరణ పత్రాలు కూడా పొందలేని స్థితిని ముఖ్యమంత్రి చూశారన్నారు. ప్రభుత్వం వచ్చిన వెంటనే వారి సమస్యలను పరిష్కరించారన్నారు. బుడగ జంగాల రిజర్వేషన్‌పై ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. ఎంపీపీ చెన్నపురెడ్డి పద్మా వెంకటేశ్వరరెడ్డి, వైస్ ఎంపీపీలు అహ్మద్‌పాషా, బూదాటి మరియదాసు, షేక్ దరియా, సిరిపురం మేస్త్రి, చింతారెడ్డి సాయిరెడ్డి, మర్రి ప్రసాదరెడ్డి, మౌలాలి, బడాబచ్చా, విభూది శ్రీను, వీరమల్లు, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

ఓటర్ల చేర్పులు, మార్పులపై పరిశీలన



రాజుపాలెం: ఓటర్ల చేర్పులు, మార్పులపై పూర్తి స్థాయిలో పరిశీలన చేస్తున్నట్లు సత్తెనపల్లి ఆర్డీవో రాజకుమారి తెలిపారు. స్థానిక తహసీల్దారు కార్యాలయంలో ఆర్డీవో గురువారం విలేకర్లతో మాట్లాడారు. చౌటపాపాయపాలెంలో నూతనంగా 98 ఓట్లు నమోదు చేసుకున్నారని, వాటిని అధికారులు పరిశీలించగా తాటికొండ, తుమ్మలచెరువు గ్రామాలకు చెందిన వారిగా గుర్తించామని తెలిపారు. ఆయా గ్రామాలలో కూడా వారికి ఓట్లు ఉన్నట్టు పరిశీలనలో తేలిందని అన్నారు. వారికి నోటీసులు ఇచ్చి స్థానికంగా ఉన్న చోటనే ఓట్లు ఇస్తామని తెలిపారు. నూతన ఓటర్ల నమోదులో 70 ఏళ్లు పైబడిన వారు కూడా ఉన్నారని పరిశీలించి ఓటు ఇస్తామని చెప్పారు. ఏ పార్టీ వారైన 30 ఓట్లు మాత్రమే నమోదు చేయించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దారు నళిని, ఆర్ఐ కబ్బిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బాలకార్మిక రహిత సమాజమే లక్ష్యం

సత్తెనపల్లి: బాల కార్మిక రహిత సమాజం కోసం అందరు కృషి చేయాలని న్యాయవాది డీ శ్రీనివాసరావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు సత్తెనపల్లి సీనియర్ సివిల్ జడ్జి, సత్తెనపల్లి మండల న్యాయ సేవాధికార కమిటీ చైర్మన్ డీ నాగ వెంకటలక్ష్మి సూచనల మేరకు కార్మిక శాఖ సంయుక్త నిర్వహణలో పట్టణంలోని సుగాలి కాలనీలో జెడ్పీహెచ్ఎస్‌లో గురువారం నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడారు. కూలీ పనులకు వెళుతున్న 14 సంవత్సరాలలోపు పిల్లల కుటుంబ సభ్యులతో కార్మిక శాఖ అధికారులు మాట్లాడి బడికి వచ్చే విధంగా చర్యలు తీసుకుంటారన్నారు. భారత దేశంలో పిల్లల చదువుకు పటిష్టమైన చట్టాలు ఉన్నాయన్నారు. అంతిమ లక్ష్యం బాలకార్మిక రహిత సమాజం కావాలన్నారు. కార్మిక శాఖ ఉద్యోగి శ్రీనివాసరెడ్డి, పారా లీగల్ వలంటీర్లు షేక్ సుభాని, షేక్ ముబారక్, ఉపాధ్యాయులు నాగిరెడ్డి, శివ తదితరులు పాల్గొన్నారు.

వరిలో సస్యరక్షణ చేపట్టాలి

క్రోసూరు: క్రోసూరు, ఎర్రబాలెం, అందుకూరు గ్రామాల్లో వరి పంటను ఏవో వేణుగోపాల్ క్షేత్రస్థాయిలో సందర్శించి సస్యరక్షణకు పలు సూచనలు చేశారు. మండలంలో 1700 ఎకరాలలో వరి సాగు జరుగుతుందని, వరి పైరు ప్రస్తుతం పాలుపోసుకునే దశలో, గింజ గట్టిపడే దశలో ఉందని తెలిపారు. ఆకుముడత, సుడిదోమ, తెగుళ్లు, పొడతెగుళ్లు ఆశించే అవకాశం ఉందని వాటి నివారణకు వాడాల్సిన మందులను తెలియజేశారు. కావున రైతులు సస్యరక్షణ, యాజమాన్య పద్ధతులు పాటించినట్లయితే పురుగులు, తెగుళ్ల బారి నుంచి కాపాడుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

గుండెపోటుతో ఎస్ఈబీ ఎస్ఐ మృతి

విజయపురిసౌత్: మాచర్ల నియోజకవర్గంలోని విజయపురిసౌత్ టీ-జంక్షన్ వద్ద ఉన్న స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో చెక్‌పోస్ట్‌లో ఎస్ఐగా పనిచేస్తున్న పీవీ సుబ్బారావు(50) గురువారం గుండెపోటుతో మృతి చెందారు. వివరాలు.. ఎస్ఐ సుబ్బారావు చెక్‌పోస్ట్‌లో విధులు నిర్వహిస్తున్న సమయంలో గుండెపోటుకు గురయ్యారు. గమనించిన ఎస్ఈబీ సీఐ వై వెంకటేశ్వరావు 108కి సమాచారం అందించి నాగార్జునసాగర్ హిల్‌కాలనీలోని కమలానెహ్రూ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం పిడుగురాళ్ళ ఆసుపత్రికి తరలించారు. వైద్య పరీక్షల అనంతరం మెరుగైన చికిత్సకు గుంటూరు తరలిస్తుండగా మార్గంమధ్యలో మృతి చెందారు. సుబ్బారావు గత రెండున్నరేళ్లుగా చెక్‌పోస్ట్‌లో విధులు నిర్వహిస్తున్నారు. మృతుడికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. ఆయన మృతిపట్ల ప్రభుత్వ విప్ పీఆర్కే, వైఎస్సార్ సీపీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి పీఆర్, మాచర్ల ఎంపీపీ తనయుడు బూడిద శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ సలహామండలి సభ్యుడు గోపిరెడ్డి, మాచర్ల ఎస్ఈబీ సీఐ ప్రసాద్‌రెడ్డి, విజయపురిసౌత్ ఎస్ఐ అనిల్‌కుమార్‌రెడ్డి, ఏఎస్ఐ మస్తాన్‌వలి, నెల్లూరి ఎక్సైజ్ ఎస్ఐ శ్రీహరి సంతాపం వ్యక్తం చేశారు.

సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే జగనే కావాలి

కోలాహలంగా వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాలు



వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేస్తున్న దృశ్యం

సత్తెనపల్లి: సంక్షేమం, అభివృద్ధి ఫలాలు పేదలందరికీ అందాలంటే ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి కావాలని వైఎస్సార్ సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ గీతాహాసంతి అన్నారు. రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు ఆదేశాల మేరకు పట్టణంలోని 4, 28 వార్డులకు సంబంధించి 4వ సచివాలయంలో గురువారం నిర్వహించిన 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలోనే రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందాయన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందించడంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఎంతగానో దోహదపడుతున్నాయన్నారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చల్లంచర్ల సాంబశివరావు మాట్లాడుతూ పేదల కళ్లల్లో ఆనందానికి సీఎం జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టారన్నారు. రానున్న 2024 ఎన్నికల్లో తిరిగి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ నాగుర్‌మీరాన్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాదరణ నాయకుడు సీఎం జగన్ ఒక్కరేనన్నారు. జగనన్న అవినీతి రహితంగా పారదర్శకంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ముందుగా నాలుగున్నరఏళ్లలో 4వ సచివాలయం పరిధిలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులకు సంబంధించి రూ.32,86,34594 డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేశారు. అనంతరం వార్డులో బస చేసేందుకు ఉపక్రమించారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు షేక్ మౌలాలి, 28వ వార్డు కౌన్సిలర్ షేక్ తాహేర్ ఉన్నిసా, 4వ వార్డ్ ఇన్‌చార్జ్ బచ్చు మనోహర్, పార్టీ నాయకులు మహమ్మద్ గని, వెంకట్రావు, ఘన్‌సైదా, సయ్యద్ బుడే, చిన్న ఘన్‌సైదా, సత్తెనపల్లి బసవయ్య, నాసరయ్య, శ్రీనివాసరావు, మున్సిపల్ మేనేజర్ ఎస్.సాంబశివరావు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, కార్యకర్తలు, తదితరులున్నారు.

రాష్ట్ర భవిష్యత్తుకు జగనన్నే కావాలి

మాదల(ముప్పాళ్ళ): రాష్ట్ర ప్రజలకు మంచి జరగాలంటే అన్ని విధాలా అభివృద్ధి చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కావాలని గుంటూరు మార్కెట్ కమిటీ చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ అన్నారు. మండలంలోని మాదల గ్రామంలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యత కల్పించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. రాజకీయాలకు అతీతంగా అందరికీ సంక్షేమ పథకాలు అందించిన జగన్‌మోహన్‌రెడ్డిని మరలా గెలిపించుకుందామన్నారు. సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేశారు. అనంతరం బస చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోటేశ్వరమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు రామలింగారెడ్డి, మండల కన్వీనర్ శ్రీనివాసరావు, మండల సచివాలయ జేసీఎస్ కన్వీనర్ వెంకటేశ్వరరెడ్డి, ఉప సర్పంచ్ శ్రీనివాసరావు, ఎంపీటీసీ అంజిబాబు, సొసైటీ అధ్యక్షుడు వెంకటరెడ్డి, సైదా, పుల్లారెడ్డి, గోపాలరావు, శ్రీనివాసరావు, బుజ్జి, సచివాలయ కన్వీనర్లు నాగేశ్వరరావు, కిరణ్‌కుమార్, శిరీష పాల్గొన్నారు.



అమరావతి సచివాలయం-2లో మాట్లాడుతున్న ఎంపీపీ మేకల హనుమంతరావు



మాదలలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో బోర్డును ఆవిష్కరిస్తున్న రాజనారాయణ, నాయకులు

గారపాడులో పల్లెకుపోదాం

పెదకూరపాడు: మండలంలోని గారపాడు గ్రామంలో పల్లెకుపోదాం, ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం జెడ్పీటీసీ కంకణాల స్వర్ణ కుమారిశివాజీ ప్రారంభించి గ్రామ అభివృద్ధి, సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గారపాడులో డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా రూ.23 కోట్లు, నాడు-నేడు ద్వారా రూ.కోటి 43 లక్షలు, సచివాలయం ఆర్బీకే, విలేజ్ హెల్త్ క్లినిక్ 80 లక్షలు, సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.55 లక్షలు, చెక్ డ్యాం నిర్మాణానికి రూ.30 లక్షల అభివృద్ధి జరిగిందన్నారు. గతంలో ఎన్నడూ ఇలాంటి అభివృద్ధి మన గ్రామంలో చూడలేదని మళ్లీ మన రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ షేక్ షరీఫ్, మాజీ సర్పంచ్ గణేష్ మాధవరావు, సచివాలయ కన్వీనర్ గోలి ఎలమందయ్య, సచివాలయ సిబ్బంది వలంటీర్లు వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

అమరావతి సచివాలయం-2లో పల్లెకుపోదాం

అమరావతి: ప్రభుత్వం నిర్వహిస్తున్న పల్లెకు పోదాం కార్యక్రమం అమరావతి గ్రామ సచివాలయం-2లో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎంపీపీ మేకల హనుమంతరావు, మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు భవిరిశెట్టి హనుమంతరావు ప్రారంభించి సచివాలయంలో ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామ సచివాలయం-2 పరిధిలో రూ.46.19 కోట్లు సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు భవిరిశెట్టి హనుమంతరావు, గ్రామ సర్పంచ్ పి.రాజేశ్వరి, వైఎస్సార్‌సీపీ మండల జేసీఎస్ కన్వీనర్ నాయుడు రాంబాబు ఈవోపీఆర్డీ గంగాధర్, వైఎస్సార్‌సీపీ నాయకులు బసవయ్య, శివశంకర్ గ్రామస్తులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ సంక్షేమం వైఎస్సార్‌సీపీతోనే సాధ్యం

నకరికల్లు: కులమతాలకు, పార్టీలకు అతీతంగా అన్నివర్గాల వారికి సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైఎస్సార్‌సీపీ మాత్రమేనని మాజీ ఎమ్మెల్యే యర్రం వెంకటేశ్వరరెడ్డి అన్నారు. మండలంలోని గుండ్లపల్లి గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా గురువారం గడప గడపకు పర్యటించారు. ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు న్యాయం జరిగిదంటే అది ఒక్క వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం హయాంలోనేనని ప్రజలే చెబుతున్నారని అన్నారు. గ్రామగ్రామాన ప్రజలు మళ్లీ జగనన్న ప్రభుత్వమే రావాలని కోరుకుంటున్నారని అన్నారు. కార్యక్రమంలో మండల జేసీఎస్ కన్వీనర్ మేడం ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, సర్పంచ్ కొత్తపల్లి ప్రసాద్, ఉపసర్పంచ్ జూపల్లి మోషె, ఎంపీటీసీ సభ్యులు, సచివాలయం కన్వీనర్‌లు, వార్డు సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పుస్తకాలు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే వెంకటేశ్వరరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి

భక్తిశ్రద్ధలతో సత్యసాయిబాబా జయంతి వేడుకలు




కృష్ణాజలాలను, పంచామృతాలను ఊరేగింపుగా తెస్తున్న దృశ్యం



సత్యసాయిబాబా జయంతి వేడుకలలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

అమరావతి: భగవాన్ సత్యసాయిబాబా 98వ జయంతి వేడుకలు గురువారం స్థానిక షిర్డీసాయి-పర్తిసాయి కపోతేశ్వర ధ్యానమందిరంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేకువజామున సాయిబాబా భక్తులు అమరావతి పురవీధులలో నగర సంకీర్తన గావించారు. పవిత్ర కృష్ణాజలాలతో పాటు పంచామృతాలను మేళతాళాలతో ఊరేగింపుగా ఆలయంలోకి తీసుకొచ్చారు. సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో బాబావారి 98వ జయంతిని పురస్కరించుకుని గురువారం 98 మంది పేదలకు సత్యసాయి సేవాసమితి పూర్వ ఆధ్యాత్మిక కన్వీనర్ బాల లక్ష్మీనరసింహ పుల్లంరాజు చేతుల మీదుగా దుప్పట్లు పంపిణీ చేశారు.అలాగే మందిరంలో నూతనంగా ఏర్పాటు చేసిన భోజనశాలను రాష్ట్ర సీపీఐ సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తులకు విశేషంగా అన్నదానం నిర్వహించారు. కన్వీనర్ జాజి బాబు, మంచినేని అఖిలాండమ్మ మానూరి రమేష్, వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణలతో, భక్తులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు తీర్థేష్



మల్యాల తీర్థేష్‌ను అభినందిస్తున్న దృశ్యం

అమరావతి: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఇటీవల గుంటూరు జిల్లా వెనిగండ్ల జెడ్పీ హైస్కూల్‌లో జరిగిన రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలలో 14వ మైలు వీనస్ హైస్కూల్ విద్యార్థి మల్యాల తీర్థేష్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. గురువారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ నల్లూరి సాంబశివరావు, అకడమిక్ డైరెక్టర్ త్రివేణి, హెచ్ఎం రాధాకృష్ణ, కోచ్ నాగరాజు, వ్యాయామ ఉపాధ్యాయుడు సునీల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తీర్థేష్‌ను అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ నుంచి 14 సంవత్సరాలలోపు బాలుర సాఫ్ట్‌బాల్ విభాగంలో 2024 జనవరిలో జరగబోయే నేషనల్ లెవల్ టీమ్‌కు తీర్థేష్ ఆడుతున్నాడన్నారు.

చింతపల్లి మండల పరిషత్ పాఠశాల సందర్శన



చింతపల్లిలో పాఠశాల విద్యార్థులతో మాట్లాడుతున్న జెడ్పీటీసీ విజయప్రతాప్‌రెడ్డి

అచ్చంపేట: మండలంలోని చింతపల్లిలోగల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను జెడ్పీటీసీ సభ్యులు తుమ్మా విజయప్రతాప్‌రెడ్డి సందర్శించారు. విద్యార్థులకు జగనన్న కానుకలు సక్రమంగా అందాయా లేదా, జగనన్న గోరుముద్ద మెనూప్రకారం వడ్డిస్తున్నారా లేదా అనే విషయాలను ఆరా తీశారు. విద్యార్థుల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులంతా గొప్పవారు కావాలన్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కలలను సాకారం చేయాల్సిన బాధ్యత మీ అందరిపై ఉందన్నారు. మీకోసం కార్పొరేట్ స్థాయిలో పాఠశాలలను నిర్మిస్తున్నారని, మీ అందరికి జగన్‌మామ కానుకను పంపిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు బలిజేపల్లిలో 'వై ఏపీ నీడ్స్ జగన్'

రాజుపాలెం: మండలంలోని బలిజేపల్లిలో నేడు వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ తేలుకుట్ల రాజేశ్వరిచంద్రమౌళి గురువారం తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయం అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొనాలని కోరారు.

దేవరంపాడు దేవస్థానంలో ఎకోపార్కు ఏర్పాటు



ఎకోపార్కుకు స్థలాలు పరిశీలిస్తున్న జిల్లా ఫారెస్టు అధికారి, సిబ్బంది

రాజుపాలెం: పల్నాడు తిరుపతిగా పేరొందిన దేవరంపాడు నేతి వెంకన్నస్వామి ఆలయాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరచనున్నట్లు జిల్లా అటవీ శాఖాధికారి(డీఎఫ్‌వో) రామచంద్రరావు తెలిపారు. మండలంలోని దేవరంపాడు దేవస్థానంలో ఎకోపార్కు ఏర్పాటు చేసేందుకు గురువారం దేవస్థానం పరిసరాలను పరిశీలించారు. ఈ సదంర్భంగా డీఎఫ్‌వో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎకోపార్కు ఏర్పాటు చేసేందుకు రూ.2 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. దేవస్థానం పరిసరాలలో చెట్లు, స్నానాల గదులు, చిల్డ్రన్ పార్కు, చెప్పులు భద్ర పరుచుకోవడానికి ఒక రూమ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. తిరునాళ్ల సందర్భంగా వ్యాపారస్తులు షాపులు, నడక దారి, మొక్కల పెంపకం ఎంట్రన్స్‌లో ఆర్చి తదితర సౌకర్యాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఆయనతోపాటు నరసరావుపేట రేంజ్ అధికారి వెంకటరమణ, డీఆర్వో నీలిమ, బీట్ అధికారి గోవింద రాజులు పాల్గొన్నారు.

ఆత్మహత్యకు యత్నించిన ఆటో డ్రైవర్ మృతి

రాజుపాలెం: ఆత్మహత్యకు యత్నించిన ఆటో డ్రైవర్ చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన గుంటూరు జీజీహెచ్‌లో గురువారం తెల్లవారుజామున జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. మాచవరం మండలం మోర్జంపాడు గ్రామానికి చెందిన వడిత బాలాజీనాయక్‌కు(33), దాచేపల్లి మండలం శంకరాపురం గ్రామానికి చెందిన కోటేశ్వరి భాయ్‌తో 15 ఏళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలు. ఏడు ఏళ్ల క్రితం భార్య, పిల్లలను వదిలేసి పిడుగురాళ్ల గాంధీనగర్‌కు చెందిన వితంతు మహిళతో బాలాజీనాయక్ సహజీవనం చేస్తున్నాడు. ఈ క్రమంలో ఆమె పట్ల కూడా అనుమానం వ్యక్తం చేస్తుండటంతో రెండు, మూడు నెలల నుంచి ఆమె పిడుగురాళ్లలో పిన్ని ఇంట్లో ఉంటోంది. ఈ నేపథ్యంలో ఈ నెల 21న రాజుపాలెం శివారు ప్రాంతాల్లో కోళ్లఫారాల వద్ద బాలాజీనాయక్ పురుగు మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. 108 వాహనంలో గుంటూరు జీజీహెచ్‌కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. రాజుపాలెం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

పురుగుల మందు తాగించారు..

పురుగు మందు తాగిన బాలాజీనాయక్ జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ పోలీసు వారికి మరణ వాంగ్మూలం ఇచ్చాడు. సహజీవనం చేసే ఆమె, ఆమె పిన్ని సైదాబీ, కుమారుడు బాలసైదులు ముగ్గురు కలసి నా చేత పురుగుల మందు బలవంతంగా తాగించారని వాంగ్మూలంలో తెలిపాడు. దీంతో సత్తెనపల్లి డీఎస్పీ ఆదినారాయణ రాజుపాలెం పోలీసు స్టేషన్‌కు వచ్చి విచారణ చేపట్టారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వృద్ధులకు బియ్యం, దుస్తులు పంపిణీ

వెల్దుర్తి: పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం, గుండ్లపాడు గ్రామ ఎస్సీ కాలనీ హౌస్ ఆఫ్ ద చర్చి వద్ద వివేకానంద చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షుడు మెట్టు గోవిందరెడ్డి ఆధ్వర్యంలో పేద వృద్ధులకు బియ్యం, దుస్తులు పంపిణీ చేయటం హర్షణీయమని ఎస్ఐ వి.శ్రీహరి అన్నారు. ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ సభ్యులు రాయసూతల సురేష్ అధ్యక్షతన గురువారం జరిగిన కార్యక్రమంలో స్థానిక చర్చి పాస్టర్ కుక్కమూడి యోహాన్ పాల్గొని మాట్లాడారు.

వైభవంగా అభయాంజనేయస్వామి ప్రతిష్ట మహోత్సవం



నూతనంగా ప్రతిష్ఠించిన అభయాంజనేయ స్వామికి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

అమరావతి: మండలపరిధిలోని దిడుగు గ్రామంలో అభయాంజనేయస్వామి, జీవధ్వజా, గణపతి, నాగేంద్రస్వామి నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని గురువారం వైభవంగా నిర్వహించారు. యాజ్ఞిక బ్రహ్మ నారాయణం రఘురామ్ పర్యవేక్షణలో చతుస్థానార్చనలు, శాంతిహోమం నిర్వహించారు. ఉదయం 10.55 గంటలకు హోమశాల నుంచి అభయాంజనేయస్వామి విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకుని వచ్చి నూతనంగా నిర్మించిన ఆలయంలో వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ ప్రతిష్ఠించారు. అనంతరం మహా పూర్ణాహుతి, కుంభప్రోక్షణ మహాసమారాధన నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ట అనంతరం మొదట ధేనుదర్శనం, దిష్టికుంభం, ప్రథమార్చన నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. గణపతి, నాగేంద్రస్వామి విగ్రహాలతోపాటు జీవధ్వజ ప్రతిష్ట నిర్వహించారు. తదుపరి అభయాంజనేయ స్వామి వారికి నాగవల్లీ దళార్చన నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

స్వామి సేవలో ఎమ్మెల్యే నంబూరు

దిడుగు గ్రామంలో గురువారం నూతనంగా ప్రతిష్ఠించిన అభయాంజనేయస్వామికి పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత నిర్వాహకులు, వేద పండితులు స్వాగతం పలుకగా ప్రత్యేక పూజల అనంతరం అర్చకులు ఆశీర్వచనం చేసి స్వామి శేష వస్త్రం, తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం భక్తులకు నిర్వహించే అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

రాజ్యాంగం పట్ల అవగాహన కలిగి ఉండాలి

సత్తెనపల్లి: డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం పట్ల విద్యార్థినిలు అవగాహన కలిగి ఉండాలని రామకృష్ణాపురం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శైలజ అన్నారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ గుంటూరు జిల్లా రీజనల్ కోఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం ఆమోద దినోత్సవం సందర్భంగా విద్యార్థినులకు గురువారం క్విజ్ పోటీలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ శైలజ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో అంబేద్కర్ ప్రతి పౌరునికి స్వేచ్ఛను కల్పించారన్నారు. అంబేద్కర్ 60 దేశాల రాజ్యాంగాలను పరిశీలించి భారత రాజ్యాంగాన్ని తయారు చేశారన్నారు. 1946 డిసెంబర్ 9న రాజ్యాంగ పరిషత్తు తొలి సమావేశం నిర్వ హించారన్నారు. చివరికి 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగాన్ని ఆమోదించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినులు, రామకృష్ణాపురం అంబేద్కర్ బాలికల పాఠశాల, జూనియర్ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

మిరపలో సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించాలి



అబ్బూరులో మిరప పంటను పరిశీలిస్తున్న ఉద్యానశాఖాధికారిణి జనని

సత్తెనపల్లి: మిరప పంటలో తెగుళ్ల నివారణకు సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించాలని ఉద్యాన శాఖ అధికారిణి సీహెచ్ జనని అన్నారు. సత్తెనపల్లి మండలం అబ్బూరు గ్రామంలో క్షేత్ర స్థాయిలో మిరప పంటను గురువారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం మిరప పంటలో బొబ్బర తెగులు, వేరుకుళ్ళు తెగులు ఆశించాయన్నారు. ఈ వైరస్ తెల్లదోమ ద్వారా వ్యాప్తి చెందుతుందన్నారు. దీని నివారణకు సమగ్ర యాజమాన్య పద్ధతులు చేపట్టినట్లయితే వైరస్‌ను అరికట్టి మిరప పంటను కాపాడుకోవచ్చన్నారు. వైరస్ సోకిన మొక్కలను ఎప్పటికప్పుడు గమనించి నాశనం చేయాలని, పొలంలో పసుపు రంగు జిగురు అట్టలు ఎకరానికి 20 నుంచి 30 వరకు ఉంచినట్లయితే తెల్లదోమను నివారించవచ్చన్నారు. కార్యక్రమంలో గ్రామ ఉద్యాన శాఖ అధికారి పవన్ కుమార్, రైతులు, తదితరులున్నారు.

ఆడుదాం ఆంధ్రా అవగాహనా ర్యాలీ

మాచవరం: విద్యార్థులు ఆటల్లో రాణిస్తే మంచి గుర్తింపు లభిస్తుందని మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ దారం లక్ష్మిరెడ్డి అన్నారు. మండలంలోని మోర్జంపాడు, గంగిరెడ్డిపాలెం, మాచవరం గ్రామాల సచివాలయాల పరిధిలో ఆడుదాం ఆంధ్రా-కులగణనపై గురువారం అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయి ఆటల పోటీలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులు మండల, జిల్లా స్థాయిలో ఆడేందుకు అవకాశం ఉంటుందన్నారు. కులగణన సర్వే పట్ల ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షణీయమన్నారు. కులగణనపై సచివాలయ సిబ్బంది, వలంటీర్లకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శివాయాదవ్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ చౌదరి సింగరయ్య, ఎంపీడీఓ వరప్రసాద్, వైస్‌ఎంపీపీ నన్నేషైదా, ఆయా గ్రామాల సర్పంచులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, నాయకులు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశ ప్రకటన

యూత్రేపియా పరస్పర సహాయక సహకార పొదుపు మరియు పరపతి సంఘం లి అమరావతి. రి.నెం. AMC / GNT / DCO / 2022 / 4162 సర్వసభ్య సమావేశము ది.30-11-2023 గురువారం ఉదయం 11 గంటలకు యూత్రేపియా కో ఆపరేటివ్ సొసైటీ అమరావతి ఆవరణలో జరుపుటకు నిర్ణయించడమైనది. ఈ సర్వసభ్య సమావేశమును జయప్రదం చేయవలసినదిగా కోరుచున్నాము.

అజెండ విషయములు: 1) మన సంఘం యొక్క వ్యాపార విస్తరణను అమరావతి మండలముతో పాటుగా పల్నాడు జిల్లాకు సంబంధించిన 28 మండలాల్లో విస్తరించుట గురించి. 2) మన సంఘం యొక్క సెప్టెంబరు 2023 నుండి అక్టోబరు 2023 వరకు జమా ఖర్చులు ఆమోదించుట గురించి. 3)అధ్యక్షుల వారి అనుమతితో ఇతర అంశములు.

తేది: 23-11-2023 | ఇట్లు: - ఆర్.నాగరాణి

స్థలం: అమరావతి | యూత్రేపియా MACT & CS L.td., అమరావతి